క్లుప్తంగా

తాగునీటి పథకం ప్రారంభం



బొడ్డాపుట్టులో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ మత్స్యలింగం

హుకుంపేట: మండలంలోని పాతకోట పంచాయతీ బొడ్డాపుట్టు, దంగిడిగున్న గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం శుక్రవారం పర్యటించారు. ఈ నేపథ్యంలో దంగిడిగున్న, బొడ్డాపుట్టు గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా నిర్మించిన తాగునీటి పథకాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్రామలాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టిందన్నారు. సర్పంచ్ పాటి లక్ష్మి, నాయకులు చిన్నయ్య, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనుల పరిశీలన



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి తదితరులు

అనంతగిరి: మారుమూల గ్రామాల్లో పనులు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఎంపీపీ శెట్టినీలవేణి అన్నారు. మండలంలోని గుమ్మ పంచాయతీలోని శుక్రవారం ఆమె విస్తృతంగా పర్యటించి, కరివేసు మీదుగా పోర్లువలస గ్రామానికి సుమారు రూ.80లక్షలతో నిర్మాణంలోని ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలోని పాఠశాలలోని సందర్శించి, విద్యార్థుల సామర్థ్యలను పరిశీలించారు. నాయకుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు



శివరామపట్నం పాఠశాలలో రక్త పరీక్షలు చేస్తున్న సిబ్బంది

గంగవరం : పిడతమామిడి పిహెచ్‌సీ వైద్యాధికారి సాయిరతన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పలు ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు రక్త పరీక్షలను నిర్వహించారు. శుక్రవారం బి.శివరాపట్నం గిరిజన ప్రాథమిక పాఠశాల, ఓజుబంద ఎంపీపీ పాఠశాలలో వైద్య సిబ్బంది హెచ్‌బీ పరీక్షలను నిర్వహించారు, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తదితరులున్నారు.

సర్పంచ్, అధికారుల ఔదార్యం



మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న సర్పంచ్ సుభాష్ చంద్ర,అధికారులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో అనారోగ్యంతో గుర్తు తెలియని బిచ్చగాడు శుక్రవారం ఉదయం సంతబయలు సమీపంలో మృతి చెందాడు. దీంతో స్పందించిన స్థానిక సర్పంచ్ సుభాష్‌చంద్ర,పంచాయితీ కార్యదర్శి గోపి, వీఆర్‌వో రమేష్,ఏఎస్‌ఐ లక్ష్మణరావు సాయమందించారు.గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడని స్థానికులు అధికారులకు తెలియజేశారు.దీంతో స్థానికుల సహాయంతో బిచ్చగాడి మృతదేహాన్ని అధికారులు అంత్యక్రియలు పూర్తి చేశారు.పంచాయితీ,రెవెన్యూ అధికారులు చూపించిన చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

ఓటు హక్కు కల్పించాలి

పెదబయలు: మండల కేంద్రంలో బీఎల్‌వోలతో శుక్రవారం తహసీల్దార కృష్ణారావు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాల్లో మార్పు, చేర్పులు చేయాలన్నారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించలన్నారు.అర్హత ఓటు లేదనే ఫిర్యాదులు రావడానికి వీలులేదని ప్రతీ ఒక్కరికి ఓటు హక్కును కల్పించాలన్నారు. ఆర్ఐ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9676392974, 9390991099
సాక్షి



అరకులోయలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ రామన్న, నేతలు



భీంపోల్‌లో పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ శెట్టినీలవేణి, నేత స్వామి



గొట్టాలరేవులో పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న సర్పంచ్ బొజ్జయ్య తదితరులు



మారేడుమిల్లిలో స్థానికులకు పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న వివరిస్తున్న పార్టీ శ్రేణులు



అమీనాబాద్‌లో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

జగనన్నతోనే సుపరిపాలన సాధ్యం

అరకులోయ రూరల్: జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. వాడవాడలా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండలంలోని చినలబుడు పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణకుమార్, వైస్ ఎంపీపీ కిల్లో రామన్నలు మాట్లాడుతూ జగనన్నతోనే సంక్షేమం, సుపరిపాలన సాధ్యమని, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. మండల కన్వీనర్ పట్టాసీ సంపత్‌కుమార్, సర్పంచ్ ఉపేంద్ర, ఎంపిటీసీ సభ్యుడు శత్రుగున్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి అప్పాలు, సచివాలయం కన్వీనర్ రంజిత్‌కుమార్, నాయకులు శ్రీను, సోమేష్, రామారావు,పూర్ణ, నర్సింగ్, గురు, చైతు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని పర్రెడ. పెద్దాపుట్టు, అంబపడ, లక్ష్మీపురం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బొండా వరహాలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు కూడ బొంజుబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, వైస్ ఎంపీపీ రాజుబాబు, మాజీ ఎంపీపీ ఎస్.ఉమామహేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీలు జె. గంగాభవాని, కె.సూర్యనారాయణ, సర్పంచ్‌లు చెండా రవిశంకర్, కాతారి సురేష్‌కుమార్. నాయకులు అజయ్‌కుమార్, ధనలక్ష్మీ, సచివాలయ కన్వీనర్లు బాలరాజు, వినోద్, రవికుమార్, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని భీంపోల్ పంచాయతీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, సర్పంచ్ భీమ్మలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యానారాయణ, నాయకులు ఈశ్వరరావు, చిన్నయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: అరకు గ్రామ సచివాయ పరిధిలో కార్యక్రమంలో ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీలు లలిత, ఆనందరావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, సర్పంచ్ శారద, సచివాలయ కన్వీనర్ గణపతి, నాయకులు శాంతి, సింహాచలం, కృష్ణారావు, బీసీ సెల్ అధ్యక్షుడు మురళీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాగ్రు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: ఆడాకులలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, జేఏసీ కన్వీనర్ బి.సుధాకర్ జిల్లా కార్యదర్శి జి.సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బాబ్జీ, నాయకులు గజ్జయ్యదొర, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: గూడెం సచివాలయం-1లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీటీసీలు నాగమణి, రాజులమ్మ, కో-ఆప్షన్ సభ్యులు దావీద్, నేతలు అరుణ్ కృష్ణ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు

మారేడుమిల్లి: మారేడుమిల్లి, సున్నంపాడు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీపీ సార్ల లలితకుమారి, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ లక్కోండ రవికుమార్, సర్పంచ్‌లు కొండా జాకబ్, బట్ట చిన్న లచ్చిరెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు జి.ధర్మరాజు, జేపీఎస్ మండల కన్వీనర్ జి.అనిల్‌ప్రసాద్ (బాబీ), వైస్ సర్పంచ్ వీరబాబు, మండల కార్యదర్శి బి.గంగరాజు, నాయకులు స్మిత్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: జగ్గంపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి జెడ్పీటీసీ సభ్యురాలు బేబీ రత్నం , వైస్ ఎంపీపీ కె.గంగాదేవి, కో-ఆప్షన్ సభ్యుడు కె.ఎస్.ప్రభాకర్, ఎంపీటీసీ సభ్యురాలు పద్మావతి , కనకలక్ష్మి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, సర్పంచులు లీలావతి, సుబ్బలక్ష్మి, మరిడమ్మ, కామరాజుదొర, సొసైటీ డైరెక్టర్ సిద్ధార్థ, మండల ఇన్‌చార్జి సీహెచ్.రఘునాథ్, సచివాలయ కన్వీనర్ శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలోని గొట్టాలరేవు వీధిలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య, సచివాలయ కన్వీనర్లు సంకుర చితుకులయ్యారెడ్డి, టి.రాజారావు(కొండ్రాజు), నాయకురాలు కాంతం, గృహసారధి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని అమీనాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, సచివాలయ కన్వినర్ కొంగర మురళీకృష్ణ, సర్పంచ్ కించు వెంకటలక్ష్మి, నాయకులు జాన్‌బాబు, అర్జుబాబు, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు పాల్గొన్నారు.



అరకు సంతబయలలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు



జీకే వీధిలో స్థానికులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు



పెద్దాపుట్టులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, స్థానికులు



జగ్గంపాలెంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

సీహెచ్‌సీలో మెరుగైన వైద్య సేవలు

కూనవరం: మండల పరిధిలోని కోతులగుట్ట సీహెచ్‌సీలో చర్మవ్యాధులకు సంబంధించిన వైద్యసేవలు రోజు అందుబాటులో ఉంటాయని సూపరింటెండెంట్ డాక్టర్ టీవీ శేషిరెడ్డి శుక్రవారం తెలిపారు. ఇప్పటికే జనరల్ సర్జన్ కె.మహేష్‌బాబు ఆధ్వర్యంలో సర్జరీలు అందుబాటులో ఉన్నాయని, మరో ముగ్గురు జనరల్ వైద్యాధికారుల పోస్టులను కూడా భర్తీ చేశారన్నారు. సీహెచ్‌సీకి వచ్చే రోగులకు అన్ని రకాల వైద్యసేవలు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎక్స్‌రే, స్కానింగ్‌లతో పాటు ప్లేట్‌లేట్ సెల్ కౌంటర్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. రెండు రోజులకో సారి కుటుంబ సంక్షేమ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు పొందవచ్చుని తెలిపారు.



ఆస్పత్రిలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ శేషిరెడ్డి

విద్యార్థులకు ఆటల పోటీలు

మారేడుమిల్లి : చిల్డ్రన్స్ డే సందర్భంగా మండలంలోని బంధ ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు రాజమహేంద్రవరం ఆర్ఎస్ స్వేచ్ఛ సొసైటీ ఆధ్వర్యంలో పలు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ స్వేచ్ఛ ప్రెసిడెంట్ డాక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ పిల్లలకు ఇటువంటి స్పోర్ట్స్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. చదువుతో పాటు ఆటల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులు డాక్టర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు

కలెక్టర్ దృష్టికి మండల సమస్యలు

కొయ్యూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలను, ఐటీఐని ఏర్పాటు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసినట్టు ఎంపీపీ బడుగు రమేష్ తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి విచ్చేసిన కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలను వివరించి వినతిపత్రం అందజేసినట్టు చెప్పారు. ఇందులో భాగంగా మండలంలోని జూనియర్ కాలేజీ, ఐటీఐ ఏర్పాటుతో పాటు కాకరపాడు నుంచి సింగవరం మధ్య వంతెనల కోసం విన్నవించామన్నారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు.

అర్హులందరికీ పథకాలు

చింతపల్లిరూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ కుటుంబానికి మేలు జరుగుతుందని, అర్హులందరికీ పథకాలు అందుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని కుడుముసారి పంచాయతీలో కొటగున్నలు, కొటగున్నలకాలనీ, నిమ్మపాడు, కుడుముసారి, తురుబొంగుల గ్రామాల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో 282 గడపలను ఎమ్మెల్యే సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పార్టీలకతీతంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ప్రజల చెంతకే సేవలందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, సర్పంచ్‌లు బోండా కాంతమ్మ, సలిమితీ లక్ష్మయ్య, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, ఎంపీటీసీలు పార్వతి, ధారలక్ష్మి, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.



కుడుముసారిలో సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

కార్తీకమాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ నేడు

సాక్షి,పాడేరు: ఉమానీలకంఠేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే కార్తీక మాసోత్సవాలపై ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహిస్తున్నామని,ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహచలంనాయుడు తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఉన్నత విద్య అభ్యసించాలి

సాక్షి, పాడేరు: శ్రీకృష్ణాపురంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడ సీహెచ్.జగదీష్ విద్యార్థులకు సైన్స్ పాఠాలు బోధించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశాల మేరకు ఏజెన్సీలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ పాపులరైజేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలన్నారు. ఎంఈవో ఎస్.రామచంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాఠాలు బోధిస్తున్న జగదీష్

ఎస్ఐగా వెంకయ్య బాధ్యతల స్వీకరణ



రాజవొమ్మంగి: రాజవొమ్మంగి ఎస్ఐగా ఎస్.వెంకయ్య శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బొమ్మూరు నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన తుర్లపాటి గోపీ నరేంద్రప్రసాద్‌కు ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వహిస్తున్నారు. విధుల్లో చేరిన ఎస్ఐ వెంకయ్య మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

నాగజెర్రి హల్‌చల్

సాక్షి,పాడేరు: పట్టణంలోని మోదకొండమ్మ తల్లి ఆలయం దిగువ కాలనీలో ఓ ఇంట్లో సంచరిస్తున్న 8 అడుగుల నాగజెర్రి పాము హల్‌చల్ చేసింది. కుటుంబసభ్యులు భయంతో బయటకు పరుగులు తీశారు. విషయాన్ని స్నేక్ క్యాచర్ వాసుకు తెలియజేశారు. ఆయన పామును పట్టుకొని పాడేరు ఘాట్‌లో వాసు వదిలిపెట్టారు.



నాగ జెర్రిని పట్టుకున్న స్నేక్ క్యాచర్ వాసు

శివారు గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు

చింతపల్లిరూరల్: మన్యంలో శివారు గ్రామాల్లోనూ మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చెప్పారు. మండలంలో బెన్నవరం పంచాయతీ పోతురాజుగుమ్మలు గ్రామంలో రూ.8 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె శుక్రవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మౌలిక సదుపాయల కల్పన, పల్లెల సౌభాగ్యానికి నిరంతర కృషి చేస్తోందన్నారు. ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, సర్పంచ్ దురియా పుష్పలత, బెన్నవరం ఎంపీటీసీ సోని, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, పీఆర్ జేయి బాలకిశోర్, నాయకులు బొజ్జన్నదొర, రమణ, వంతల శ్రీను, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్ల భాగ్యలక్ష్మి

ఘనంగా యూబీఐ వార్షికోత్సవం

చింతపల్లిరూరల్/మోతుగూడెం: మండం కేంద్రంలో యూనియన్ బ్యాంక్‌లో మెనేజర్ పెనుముల నారాయణరావు ఆధ్వర్యంలో యూబీఐ 105 వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.బ్యాంక్ మెనేజర్, ఎంఈవో వనపల ప్రసాద్ కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ వినియోగదారులకు సులభతరంగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. మోతుగూడెంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వి.సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ శివకుమార్, క్యాషియర్ రాజేష్, సిబ్బంది గణేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు .



కేక్ కట్ చేస్తున్న మెనేజర్ నారాయణరావు , ఎంఈవో వనపల ప్రసాద్

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



కొర్రాయిలో కార్యక్రమాన్ని ప్రారంభించిన అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ దేవినాగు



జగనన్న సురక్ష కిట్లు అందజేస్తున్న అధికారులు ప్రజప్రతినిధులు

డుంబ్రిగుడ: కొర్రాయి పంచాయతీ కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా ఆరోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్నారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తోందన్నారు. ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శెట్టి గంగధర్‌స్వామి, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, వైస్ ఎంపీపీలు శెట్టి ఆనందరావు,లలిత, సర్పంచ్‌లు కొములు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, నాయకులు శాంతి, గణపతి,జగ్గునాయుడు, శెట్టి గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిబి,సాగ్రు, సింహాచలం ,కృష్ణారావు, నరేష్, వైద్యులు కరుణ,రాంబాబు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలోని ఇరగాయి పంచాయతీ కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. శిబిరంలో 323 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, వైద్యులు మానస, గీతాంజలి, ఉదయ్ ప్రశాంత్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్, ఎంపిడీవో వెంకటేష్, సర్పంచ్ మాదల బుట్కి, ఎంపిటీసీ సభ్యురాలు చెల్లమ్మ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్(శ్రీను) తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని టీపీ వీడు సబ్ సెంటర్లో గౌరిదేవిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో 70 మందికి వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ దేవినాగు, హెచ్‌వి టి లక్ష్మి, ఏఎన్ఎం పెంటమ్మ పాల్గొన్నారు.

గిరిజనులకు న్యాయం చేయాలి

అరకులోయ రూరల్: గిరిజనేతరులు చేపడుతున్న అక్రమ కట్టాలను నిలువరించాలని కోరుతూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. గిరిజనులను ఆదుకోవాలని కోరారు. మగ్గన్న,జగన్నాథం ,నాన్నిబాబు,చిన్నబాబు, తదితరులు పాల్గోన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి

ముంచంగిపుట్టు: మండలంలో ఇటీవల కురసిన వర్షాలకు వరి, రాగులు, సామలు దెబ్బతిన్నాయని రైతులను ఆదుకోవాలని సీపీఎం నాయకుడు రంగనాథ్ అన్నారు. తక్షణమే అధికారులు స్పందిచి రైతులు పంటల నష్టాలను గుర్తించి ఆందోకోవాలని డిమాండ్ చేశారు. మండల వ్యవసాయశాఖాధికారి శ్రీనివాసబాబుకు వినతి పత్రం అందించారు. నేతలు భీమారాజు,శ్రీను,నారాయణ,గాసిరాందొర,జీనబంధు,గిరిజన రైతులు పాల్గోన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

గూడెంకొత్తవీధి: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. ఆమె శుక్రవారం పూజరిపాకలలో రూ.4 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలు సమస్యల్లో భాగంగా రోడ్లు మంజూరు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీటీసీలు నాగమణి, రాజులమ్మ, కో-ఆప్షన్ సభ్యుడు దావీద్, యూత్ అధ్యక్షుడు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్:
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com